News Daily

ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :118 | ఖమ్మం | శనివారం, జూన్ 14, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## గురుకులాల్లోనూ డే స్కాలర్ చదువు అందిద్దాం

- సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయండి
- పట్టణాలు, నగరాల్లో ప్రభుత్వ పాఠశాలలు పెంచండి
- విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



"నాణ్యమైన భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారు. అలాంటిచోట్ల మౌలిక వసతులను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొని... ఇళ్లకు వెళ్లేలా డే స్కాలర్లకూ అవకాశం ఇవ్వడంపై అధ్యయనం చేయండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ... "కోరుకున్న విద్యార్థులందరికీ గురుకులాల్లో సీట్లు ఇవ్వలేం. అయితే, డే స్కాలర్లకు సైతం గురుకులాల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించవచ్చు.

వివరాలు 2లో..

# భగ్గుమన్న పశ్చిమాసియా



- ఇరాన్ అణు కేంద్రాలు, క్షిపణి స్థావరాలు, సైనిక ప్రధాన కార్యాలయంపై విరుచుకుపడిన ఇజ్రాయెల్
- 200కుపైగా యుద్ధ విమానాలతో వందకుపైగా లక్ష్యాలపై బాంబుల వర్షం
- ఇరాన్ భూభాగంలోకి రహస్యంగా డ్రోన్లు తరలించి కచ్చితత్వంతో దాడులు
- ముగ్గురు కీలక సైన్యాధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి
- 78 మంది పౌరుల మరణం... 329 మందికి గాయాలు
- తొలుత 100 డ్రోన్లతో ప్రతిదాడికి దిగిన టెహ్రాన్, తర్వాత వందల కొద్దీ క్షిపణుల ప్రయోగం
- టెల్ అవీవ్, జెరూసలేంలో పేలుళ్లు.. పలువురికి గాయాలు
- రెండు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలను కూల్చిన ఇరాన్!
- తాజా ఘర్షణతో పెట్రోల్, డీజిల్ ధరలకు రెక్కలు

వివరాలు 2లో..

## మరోమారు అనిశా ముందుకు కేటీఆర్

### సోమవారం హాజరు కావాలంటూ నోటీసులు



ఫార్ములా-ఈ రేసు కేసు దర్యాప్తులో భాగంగా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు అనిశా మరోమారు నోటీసులు జారీ చేసింది. ఫార్ములా-ఈ రేసుకు సంబంధించి పూర్తి అవగాహన ఉన్నందున దీనిపై తాము నమోదు చేసిన కేసు దర్యాప్తులో భాగంగా విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్‌కు అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ మజీద్ అలీఖాన్ శుక్రవారం నోటీసు జారీ చేశారు. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు తమ ఎదుట హాజరుకావాలని

వివరాలు 2లో..

## ఏపీలో నేడు పిడుగులతో కూడిన వర్షాలు



- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు
- నేడు చాలా ప్రాంతాల్లో మేఘావృతం, పిడుగులతో వానలు
- కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు
- మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వర్ష సూచన వెలువరించింది. ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది. దీని ఫలితంగా, శనివారం

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ
- వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు
- తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన ఒక పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద

వివరాలు 2లో..

## పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్
- తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని తీవ్ర హెచ్చరిక
- టిడ్కో ఇళ్లు, సీఆర్జెడ్ భూముల కేటాయింపులపై పేర్ని నానిని నిలదీత
- మెడికల్ కాలేజీ భూ సేకరణలో రూ.8 కోట్ల అవకతవకలు జరిగాయని ఆరోపణ
- పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని విమర్శ

వివరాలు 2లో..



## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- 3.64 శాతం డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం
- ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ
- పెంచిన డీఏ 2023 జనవరి 1 నుంచి వర్తింపు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. ఉద్యోగుల కరవు భత్యాన్ని (డీఏ) 3.64 శాతం పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన ఈ డీఏ 2023 జనవరి 1వ తేదీ నుంచే

వివరాలు 2లో..

# త్వరలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ?

- పంచాయతీ ఎన్నికలు.. మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు
- స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- జూలైలో సర్పంచ్ ఎన్నికలు ఉంటాయన్న మంత్రి సీతక్క వెల్లడి
- త్వరలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కసరత్తును ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్క చేసిన ప్రకటన ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. జూలై నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం

వివరాలు 2లో..



## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట



- కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- విడుదలకు సంబంధించిన నిబంధనలను ట్రయల్ కోర్టు పర్యవేక్షిస్తుందన్న ధర్మాసనం
- భవిష్యత్తులో మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి హెచ్చరిక

వివరాలు 2లో..

# భగ్గుమన్న పశ్చిమాసియా

పశ్చిమాసియా మరోసారి భగ్గుమంది. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య తీవ్రస్థాయిలో యుద్ధం మొదలైంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం భీకరస్థాయిలో విరుచుకుపడగా.. ఇరాన్ సైతం అంతేస్థాయిలో ప్రతిదాడులు చేసింది. తొలుత ఇరాన్ అణు, సైనిక స్థావరాలు, సైనిక ఉన్నతాధికారులు లక్ష్యంగా వందల క్షిపణులు, డ్రోన్లతో ఇజ్రాయెల్ దాడిచేసింది. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రారంభమైన దాడులు శుక్రవారం సాయంత్రం కూడా కొనసాగాయి. ఈ భీకర పోరులో కీలకమైన మిలిటరీ నాయకత్వాన్ని, అణుశాస్త్రవేత్తలను ఇరాన్
కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాల్లోని మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందారు. 329 మంది గాయపడ్డారు. రెండు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలను కూల్చినట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే, దీనిని టెల్ అవీవ్ వర్గాలు తోసిపుచ్చాయి. ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ తొలుత భారీ సంఖ్యలో డ్రోన్లను ఇజ్రాయెల్‌పైకి పంపింది. ఆ తర్వాత శుక్రవారం రాత్రి వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో టెలి అవీవ్, జెరూసలేంలలో పలు చోట్ల పేలుళ్లు జరిగాయి. పదుల సంఖ్యలో ఇజ్రాయెలీలు గాయపడ్డారు. పలు భవంతులు దెబ్బతిన్నాయి. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం వద్ద పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడంలో ఇజ్రాయెల్‌కు అమెరికా సహకారాన్ని అందిస్తోంది. ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల లక్ష్యంగా శుక్రవారం రాత్రి రెండు వందలకు పైగా క్షిపణులు టెహ్రాన్ వైపు నుంచి దూసుకొచ్చాయని స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. పౌర నివాసాలపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్‌ను ఇజ్రాయెల్ రాజకీయ పార్టీల నేతలు హెచ్చరించారు. ఇరాన్ ఎదురుదాడిలో నష్టం వివరాలను ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించలేదు. దేశంలో మాత్రం ఆత్యయిక పరిస్థితిని విధించింది. దేశవ్యాప్తంగా సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేని మండిపడ్డారు. శిక్ష తీవ్రంగా ఉంటుందని ఇజ్రాయెల్‌పై హూంకరించారు. జాతినుద్దేశించి ప్రసంగించిన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. మరోవైపు ఇప్పటికైనా తమతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. తాజా ఘర్షణపై ప్రపంచ దేశాలు స్పందించాయి. తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ఇరుదేశాలకు హితవుపలికాయి. ఇరాన్ ప్రతిదాడికి దిగడంతో పశ్చిమాసియాకు యుద్ధ నౌకలను, సైనిక వ్యవస్థలను అమెరికా తరలిస్తోంది. శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలు, డీజిల్ ధరలు 12 శాతానికి పైగా పెరిగాయి.

ఇరాన్ కాలమానం ప్రకారం.. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్ తొలుత దాడులు చేసింది. శుక్రవారం ఉదయం, రాత్రి కూడా దాడులు కొనసాగించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌లోని అణుకేంద్రాలు, సైనిక ప్రధాన కార్యాలయం, క్షిపణి స్థావరాలు లక్ష్యంగా టెల్ అవీవ్ వ్యూహాత్మకంగా ఈ ప్రణాళికను అమలుచేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను ముందుగా దెబ్బతీసిందని, దీని కోసం ఆ దేశంలోకి రహస్యంగా డ్రోన్లను తరలించి, అక్కడే ఓ స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని కోవర్టు ఆపరేషన్ నిర్వహించిందని ఇజ్రాయెల్ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత యురేనియం శుద్ధి కేంద్రాలపై రెండు వందలకు పైగా యుద్ధ విమానాలు, క్షిపణులతో పలుమార్లు దాడులు చేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాక్ కీలక అణు కేంద్రం ఉన్న నతాంజ్‌లోనూ పేలుళ్లు సంభవించాయి. నేలమాళిగలో నిర్వహిస్తోన్న మరో రెండు అణు శుద్ధి కేంద్రాలు... ఫోర్డో, ఇస్ఫహాన్ పైనా శుక్రవారం రాత్రి ఇజ్రాయెల్ దాడి చేసింది.

### అణుకార్యక్రమాన్ని దెబ్బతీశాం

తాజా దాడులతో ఇరాన్ అణు కార్యక్రమాన్ని దెబ్బతీశామని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. పశ్చిమ ఇరాన్‌లోని క్షిపణి ప్రయోగ కేంద్రాలు, డజన్ల కొద్దీ రాడార్ కేంద్రాలనూ ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ ధ్రువీకరించింది. దేశవ్యాప్తంగా ఆత్యయిక పరిస్థితిని ప్రకటించింది. కెర్మాన్‌షాహ్, టెహ్రాన్‌లలోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు జరిగినట్లు పేర్కొంది. తమ అణు కేంద్రాలు సురక్షితంగానే ఉన్నాయనే అర్థం స్ఫురించేలా...దాడుల జరిగిన ప్రాంతాల్లో రేడియేషన్ ఏమీ పెరగలేదని ఇరాన్ పేర్కొంది. ఇరాన్‌లోని నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి చేసిందని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) కూడా ధ్రువీకరించింది.

### అవును..వారు మృతి చెందారు: ఖమేని

ఇరాన్ మిలిటరీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పేలుళ్లలో ఆ దేశానికి చెందిన పలువురు సైనికాధికారులతో పాటు మూడు మిలిటరీ విభాగాల అధినేతలూ చనిపోయారు. వీరిలో ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) చీఫ్ మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ, సైనిక దళాల పర్యవేక్షకుడు జనరల్ మహమ్మద్ బాఘేరి, దేశ క్షిపణి కార్యక్రమ అధిపతి జనరల్ అమీర్ అలీ హాజీజదే ఉన్నట్లు సుప్రీం లీడర్ ఖమేని నిర్ధారించారు. దీంతో ఆ దేశం కీలక సైనిక నాయకత్వాన్ని కోల్పోయినట్లు అయింది. వీరి స్థానంలో కొత్తవారిని నియమించింది. అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలు కూడా మరణించారు. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తప్పదని ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు పెజెస్కియాన్ హెచ్చరించారు. నివాసాలపై దాడిచేసి ఇజ్రాయెల్ తన దుర్మార్గపు స్వభావాన్ని మరోసారి బహిర్గతం చేసిందని ఖమేనీ మండిపడ్డారు. ఆ వెంటనే ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులు మొదలయ్యాయి.

### ఉనికిని కాపాడుకోవడం కోసమే దాడి: ఇజ్రాయెల్

ఇరాన్‌పై తాజా దాడికి ఇజ్రాయెల్...‘రైజింగ్ లయన్’ అని పేరు పెట్టింది. తమ దేశ ఉనికిని కాపాడుకునేందుకే ఈ చర్య తీసుకున్నట్లు ప్రధాన మంత్రి నెతన్యాహు తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాల వల్ల తమ దేశానికి కలిగే ముప్పును తొలగించేందుకే ఈ చర్యను చేపట్టామన్నారు. ‘రైజింగ్ లయన్’ తొలి దశ మాత్రమే పూర్తయ్యిందని, ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### ఇరాక్ గగనతలం మూసివేత..

ఉద్రిక్తతల దృష్ట్యా ఇరాక్ ముందు జాగ్రత్త చర్యగా తమ గగనతలాన్ని మూసివేసింది. అన్ని విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలను నిలిపివేసింది. ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు తమ గగనతలం నుంచి వెళ్లాయని ఇరాక్, జోర్డాన్ తెలిపాయి. తమ భూభాగంలో కూలిపోయే ప్రమాదం ఉందని భావించి వాటిని కూల్చివేసినట్లు జోర్డాన్ ప్రకటించడం గమనార్హం.

### అమెరికా ఏమందంటే...

ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఏకపక్ష చర్య తీసుకుందని అమెరికా పేర్కొంది. ఇజ్రాయెల్ తన ఆత్మరక్షణ కోసం దాడులు అవసరమని తెలిపిందని అగ్రరాజ్యం వెల్లడించింది. అయితే ఇజ్రాయెల్ వైమానిక దాడులతో తమకేమి సంబంధం లేదని స్పష్టం చేసింది. టెహ్రాన్ తమ దేశానికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవద్దని సూచించింది. పరిస్థితి పూర్తిగా చేయిదాటక ముందే ఇరాన్ తమతో అణుఒప్పందం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు.

# మరోమారు అనిశా ముందుకు కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

అందులో పేర్కొన్నారు. ఈ కేసులో అనిశా అధికారులు గతంలోనే కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులుగా ఉన్న పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ పూర్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిలను కూడా విచారించింది. తర్వాత లండన్‌లో ఉన్న ఫార్ములా–ఈ ఆపరేషన్స్ సీఎఫ్‌వోను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించింది. ఇదే కేసులో కేటీఆర్‌ను మరోసారి విచారించేందుకు గత నెల 29వ తేదీనే తమ ఎదుట హాజరుకావాలని అనిశా అధికారులు నోటీసులు జారీ చేశారు. కానీ విదేశీ ప్రయాణం ఉన్నందున ఆ తేదీలో తాను విచారణకు రాలేనని, తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ లిఖితపూర్వకంగా అనిశాకు తెలిపారు. ఆ మేరకు అనిశా అధికారులు తాజాగా కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. దీంతో కొంతకాలంగా మరుగునపడిన ఫార్ములా–ఈ కేసు మరోమారు తెరపైకి వచ్చింది.

### కేటీఆర్‌కు నోటీసులు కక్ష సాధింపే: హరీశ్‌రావు

ఫార్ములా–ఈ కేసులో మరోసారి కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపేనని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. “తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారనడానికి తాజా నోటీసులే నిదర్శనం. ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కేటీఆర్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్‌రెడ్డి ఈ నోటీసులు పంపించారు. ఎన్ని రకాలుగా వేధించినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం ఆపేది లేదు” అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీఆర్‌కు నోటీసులివ్వడాన్ని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ‘ఎక్స్’ వేదికగా ఖండించారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు.

### ఎన్ని నోటీసులిచ్చినా వైఫల్యాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం: కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు.. నోటీసుల పేరుతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎన్ని నోటీసులిచ్చినా.. తెలంగాణ గొంతుకగా పోరాడుతూనే ఉంటామని, వైఫల్యాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఫార్ములా–ఈ కేసులో నోటీసులపై ఆయన ఒక ప్రకటనలో స్పందించారు. “ఫార్ములా–ఈ రేసు కోసం గత భారాస ప్రభుత్వం హెచ్‌ఎండీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి.. పారదర్శకంగా ఫార్ములా–ఈ సంస్థ ఎకౌంట్‌కు రూ.44 కోట్లు పంపించింది. ఆ డబ్బులు ఇప్పటికీ ఆ సంస్థ ఖాతాలోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ఎన్నిసార్లు నోటీసులిచ్చినా.. చట్టాలను గౌరవించే పౌరుడిగా తప్పకుండా విచారణకు వెళ్తాను. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కూడా ఏసీబీ కేసు ఉంది. ఇద్దరం జడ్జి సమక్షంలో.. లై డిటెక్టర్ పరీక్షను ఎదుర్కొందాం. దీనికి రేవంత్‌రెడ్డి సిద్ధమేనా?” అని కేటీఆర్ ప్రశ్నించారు.

# పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. “గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు” అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

### అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి!

పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు.

టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: “పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు” అని నిలదీశారు.

సీఆర్‌జెడ్ భూముల కేటాయింపులు: “2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్‌జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి” అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

భూ సేకరణలో అవినీతి: “ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం” అని హెచ్చరించారు.

బియ్యం కుంభకోణం: “పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు” అని అన్నారు.

### బందరు పోర్టుపై కుట్ర, కమీషన్ల దందా

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. “2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు” అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

### అసెంబ్లీలో నిలదీస్తా

“నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. ఆయన సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదు. తప్పు చేసి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య. ఆయన అవినీతి చిట్టాను త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. అసెంబ్లీలో కూడా చొక్కా పట్టుకుని నిలదీస్తా,” అని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తామని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అవినీతిపరుల భరతం పడతామని అన్నారు.

# గురుకులాల్లోనూ డే స్కాలర్ చదువు అందిద్దాం

తర్వాత వారు ఇళ్లకు వెళ్లి కుటుంబంతో గడపొచ్చు. దీనిపై పరిశీలించండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర విభాగాల కింద ఇంటర్ వరకు ఉన్న వివిధ విద్యాసంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న చోట కొత్తగా ప్రస్తుత ఏడాది నుంచే 571 ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభిస్తున్నాం.

### ఆ స్థలాల్లో కొత్త పాఠశాలలు

రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా జరుగుతున్నందున పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలి. హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన/వదిలేసిన స్థలాల్లో వాటిని ప్రారంభించండి. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తే ప్రయోజనం ఉంటుంది. మనిషి జీవితంలో కుటుంబం, సమాజాల ప్రాధాన్యాన్ని, వాటిపై ఉండాల్సిన బాధ్యతను పిల్లలకు తెలిసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు బాధ్యతాయుత పౌరులుగా మారతారు” అని అభిప్రాయపడ్డారు. అద్దె చెల్లించని కారణంగా గురుకులాల భవనాలకు వాటి యజమానులు తాళాలు వేస్తున్న విషయం తనకెందుకు చెప్పలేదని అధికారులను సీఎం ప్రశ్నించినట్లు సమాచారం. సమీక్షకు కొందరు సరిగా సన్నద్ధమై రాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఎండీ గణపతిరెడ్డి... వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ భవనాల ఆకృతుల నమూనాలను చూపించగా... సీఎం రేవంత్‌రెడ్డి వాటికి కొన్ని మార్పులు సూచించినట్లు సమాచారం. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి, ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

### ఆ చట్టం అమలుపైనా చర్చ!

విద్యా హక్కు చట్టంలోని 12(1)(సి) సెక్షన్‌ను అమలు చేస్తామని, దాని ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించేలా చూస్తామని, ఫీజులను తామే చెల్లిస్తామని ప్రభుత్వం ఇప్పటికే హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో సీఎం సమీక్షలో దానిపైనా చర్చించినట్లు సమాచారం. కర్ణాటక తరహాలో ప్రభుత్వ పాఠశాలలు లేనిచోట్ల మాత్రమే విద్యార్థులకు ప్రైవేట్‌లో చదువుకునే అవకాశం ఇవ్వడంపై ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలోనే కొత్తగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేస్తే... సమస్యే ఉండదని భావించి 571 పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించినట్లు భావిస్తున్నారు.

# ఏపీలో నేడు పిడుగులతో కూడిన వర్షాలు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కూడా నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఏపీఎస్‌డీఎంఏ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... ద్రోణి ప్రభావం వలన రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలబడరాదని ఆయన సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం కూడా అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని ప్రఖర్ జైన్ భరోసా ఇచ్చారు.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సాక్షి ఛానల్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా చర్చా కార్యక్రమం నిర్వహించి, అనుచిత ప్రశ్నలు వేశారన్న ఆరోపణలపై అరెస్టయిన ఆయనను తక్షణమే విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయవద్దని ధర్మాసనం ఆయనను గట్టిగా హెచ్చరించింది.తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ కొమ్మినేని శ్రీనివాసరావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశిస్తూ, బెయిల్ మంజూరు చేసింది.

కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు, ప్రక్రియలను సంబంధిత ట్రయల్ కోర్టు చూసుకుంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

విచారణ సందర్భంగా కొమ్మినేని తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ... సాక్షి ఛానల్ లో చర్చ సందర్భంగా కొమ్మినేని మహిళల పట్ల ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని... చర్చలో పాల్గొన్న ఒక ప్యానలిస్ట్ ఆ వ్యాఖ్యలు చేశారని కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు స్పందిస్తూ... పిటిషనర్ చేయని వ్యాఖ్యలకు ఆయనను ఎలా అరెస్ట్ చేస్తారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గిని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా రోహత్గి స్పందిస్తూ... ప్యానలిస్ట్ అనుచిత వ్యాఖ్యలు చేస్తుండగా ఆయనను ప్రోత్సహించేలా కొమ్మినేని వ్యవహరించారని... గట్టిగా నవ్వుతూ ఉన్నారని చెప్పారు.

ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం... కొమ్మినేనికి అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇతరులు చేసిన తప్పుకు ఆయనను అరెస్ట్ చేయడం సరికాదని స్పష్టం చేసింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- మొదటి పేజి తరువాయి

వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కొంతకాలంగా డీఏ పెంపు కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా పెంచిన 3.64 శాతం డీఏతో ఉద్యోగుల మూల వేతనంపై అదనపు భత్యం కలవనుంది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

- మొదటి పేజి తరువాయి

భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది.

# త్వరలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ?

- మొదటి పేజి తరువాయి

మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ, “రాబోయే జూలై నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నాం. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది” అని తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని, ఇందుకోసం పార్టీలోని పాత, కొత్త నేతల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదివరకే పలుమార్లు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వివిధ జిల్లాల నేతలతో జరిగిన సమావేశాల్లో జూలైలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించినట్లు సమాచారం.

## వడియారం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**జూన్ 13 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం వడియారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలోని ఐదు సంవత్సరాలు నిండిన బాల బాలికలను నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత, అమరేశ్వరి అంగన్వాడీ టీచర్లు రమ, రాణి, స్రవంతి, రేణుక మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సిద్దమ్మ ఆయ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కలను నెరవేర్చుతున, కాంగ్రెస్ పార్టీ

● మండల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, కొండి శ్రీనివాస్



**జూన్ 13 ( సీ కే న్యూస్) చేగుంట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి సహాయంతో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది, లబ్ధిదారులు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం, మాకు సహాయం అందించడంతో మాకు సంతోషంగా ఉంది అలాగే మరి మిగతా ఉన్న లబ్ధిదారులకు, విడుదలవారీగా ఇవ్వాలని కోరుతూనము, మాకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసినందుకు, సంతోషపడుతున్నాము, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మా గ్రామానికి మొదటి విడతగా, 15 ఇల్లు మంజూరు చేసినందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మరియు గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్, మంత్రివర్యులు, దామోదర్ రాజనర్సింహ,కు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, కొండ సురేఖ కి ముఖ్యంగా మా ఆత్మీయ అన్నయ్య దుబ్బాక నియోజకవర్గ ముద్దుబిడ్డ అందరివాడు ఆత్మీయుడు
సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నకి పొలంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున, మరియు ఇందిరమ్మ కమిటీ తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో,గ్రామ కార్యదర్శి స్రవంతి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు కరె స్వామి, ఉపాధ్యక్షుడు కొండి మల్లేశం, చౌడం నర్సింలు, యట నరేష్, కొండి సౌందర్య,జె స్వామి,డి సురేష్, రాజు, యాదగిరి, ఆంజనేయులు, యాదగిరి,వెంకటి, సత్యనారాయణ, నర్సింలు, డి రాజు, కిషన్, తదితరులు పాల్గొన్నారు

## భూభారతితో రైతన్నకు భరోసా, తాసిల్దార్ శ్రీకాంత్



**జూన్ 12 (సీ కే న్యూస్) చేగుంట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, భూభారతి కార్యక్రమని రాష్ట్రమంతా,02 06,2025 నాడు ప్రారంభించి భూభారతి ప్రజల వద్దకే రైతన్న నుంచి మంచి స్పందన, లభిస్తుంది 13-06-2025 శుక్రవారం నాడు చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి చేగుంట మండల్ తాసిల్దార్ శ్రీకాంత్, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు భూభారతిలో సాదా బైనామాలు కొనుగోలు భూములపై వచ్చిన ఫిర్యాదులు 29 ది, ప్రతి ఒక్క ఫిర్యాదును మేరకు ప్రభుత్వం స్పందించి ప్రతి ఒక్క రైతు చేసుకున్న ఫిర్యాదుల మేరకు ప్రతి దాని పరిశీలించి ప్రజాస్వామ్యంబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో చేగుంట రెవెన్యూ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు,

## బ్రిలియంట్ స్కూల్ ఆత్మకూరు లో విద్యార్థులకు అక్షరాభ్యాసం

# నూతన విద్యార్థులకు స్వాగత వేడుకలు

**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** బ్రిలియంట్ స్కూల్ ఆత్మకూరు లో నూతన విద్యా సంవత్సరం 2025-26 ప్రారంభం అయినందున స్కూల్ యాజమాన్యం నూతనంగా స్కూల్ లో చేరే చిన్నారులకు యాదగిరి గుట్ట వేదపండితులు సతీశ్ రాజు చే అక్షరాభ్యాసం నిర్వహించటం జరిగింది మరియు ముస్లిం మతగురువు మక్సూద్ అలీ గారిచే ముస్లీం విద్యార్థులకు దువా ఇప్పంచటం జరిగింది మరియు అందరు విద్యార్థులకు ఆశీర్వచనం ఇప్పించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మా పాఠశాల ముందంజలో. వుందని విధ్యార్థులకు విద్యతో పాటు క్రీడలు క్రమశిక్షణ పై దృష్టి కేంద్రీకస్తున్నామని తెలిపారు విద్యార్థులు స్వాగత వేడుకలు నిర్వహించారు
ఈ కార్యక్రమం లో మాజీ యంపిపీ ప్రతికంఠం హేమలత రాజు ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, ఉపాద్యాయులు యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, లావణ్య, విజయ, నాగరాణి, మెహరాజ్, నాగలక్ష్మి, అశ్విని,గౌతమి, భవాని, మౌనిక, అలివేణి, వెంకటేష్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్యాతంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అక్షరాభ్యాసం





**సీకే న్యూస్ జూన్ 13 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక క్యాతంపల్లి గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమము అంగరంగ వైభవంగా జరిగింద . కార్యక్రమము కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ , ఏఏపిసి చైర్మన్ స్వప్న , మాజీ ఉపసర్పంచ్ రాజు, గ్రామస్తులు ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారెడ్డి, కేశవరెడ్డి ,కిషన్ ,సంపత్ రెడ్డి , మాధవి ,అంగన్వాడి టీచర్ మమత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గౌరవ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎంజీ ప్రియదర్శి గారి అకాల మరణం పట్ల AILU జిల్లా కమిటీ సంతాపం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 13.** తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి ఎంజీ ప్రియదర్శి గారి అకాలమరణం న్యాయ రంగానికి తీరని లోటు అని %ూ×ూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకటరెడ్డి అన్నారు. ఆమె జిల్లా న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ఎనలేని సేవలందించి, న్యాయవ్యూహాలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడంలో తనదైన ముద్ర వేసారు.
ఇటీవల కాలంలో ఆమె హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందడం న్యాయ రంగానికి గర్వకారణంగా నిలిచిన సందర్భంలోనే, ఆమె అకాల మరణం వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని, అన్నారు.గౌరవ న్యాయమూర్తిగా ఆమె చేసిన సేవలు,ఆమె తీర్పులు న్యాయవ్యవస్థ పట్ల నమ్మకాన్ని బలపరిచినవే కాక, సమాజంపై సానుకూల ప్రభావం చూపినవిగా నిలిచాయి.
ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. ఆమె న్యాయ సేవలు చిరస్మరణీయమవుతాయని, న్యాయవాదుల హృదయాల్లో ఆమె స్మరణ శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవాధ్యక్షులు కుక్కదువ్వ సోమయ్య, అధ్యక్షులు బోల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండీ నేహాల్, సహాయ కార్యదర్శి శ్రీహరి, సీసా శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా తన వంతు కర్తవ్యం గా ధర్మసాగర్ గ్రామంలోని మురికి కాలువలను శుద్ధి చేస్తున్న మానవతావాదిపొన్నాల జడ్సన్.

**సి కె న్యూస్ జూన్ 13 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ గ్రామానికి చెందిన పొన్నాల జడ్సన్ , గత మే నెల ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు, వాడవాడలలోని మురికి కాలువలను చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయడం, స్వయంగా, ఎలాంటి పారితోషకం లేకుండా చేస్తూ మానవతా సేవకు కొత్త అర్థం చూపుతున్నారు.
ఇది కేవలం శుభ్రత మాత్రమే కాదు గ్రామ ప్రజల ఆరోగ్యం, స్వచ్ఛ జీవనం, నిగ్రహం, గ్రామ అభివృద్ధి పట్ల ఉండే బాధ్యతకు అతను ఒక ఆదర్శ ప్రతిబింబం. యువతలో మరింత చైతన్యం రేపేలా, చూపిస్తున్న మార్గం నూతన మార్గదర్శిగా నిలుస్తుంది.



## 409 సర్వే నెంబర్ లో గల భూమిని క్రమబద్దీకరించాలి.

● హద్దురాళ్ళు నాటాలి ప్రభుత్వ భూమిని కాపాడాలి.




**కసిర బోయిన లింగయ్య యాదవ్ సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గారికి అరూరు గ్రామం వేదశ్రీ వెంచర్ దగ్గర గల 409 సర్వే నంబర్ గుట్టలకు అనుకోని ఉన్న భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తున్నారని,అట్టి భూమికి సర్వే చేయించి హద్దు రాళ్ళు నాటించగలరు . గుట్టకు అనుకోని ఉన్న మట్టిని కూడా తీసుకొని వెళ్లకుండా ఉండాలి అని %వీ=ా, ఐు, =×% వినతి పత్రం ఇవ్వటం జరిగింది. మరియు బద్ధం రామకృష్ణ రెడ్డి కాలనీ పక్కన బోడ గుట్ట చుట్టూ కూడా హద్దు రాళ్ళు నాటించగలరు అని వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఇట్టి అరూరు గ్రామంలో గుట్టలు, , గొర్రెలు, మేకలు , పశువులు మేపుకుంటూ ఊరి ప్రజలు జీవనోపాధి పొందుతున్నారని. తెలియజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ఆరూరి యాదవ సంఘం అధ్యక్షులు లింగయ్య యాదవ్ ఆవుల స్వామి చెమ్మయ్య మాజీ సర్పంచి వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు అందరూ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** నేను ప్రభుత్వ పాఠశాలలో చేరినందుకు తోటి విద్యార్థులకు అన్నం ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉంది: విద్యార్థి లోడి రక్షిత గౌడ్
ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం చికెన్ తో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసిన లోడి రక్షిత గౌడ్ ఈ సందర్భంగా లోడి రక్షిత మాట్లాడుతూ నేను ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతిలో చేరాను.ఈ సందర్భంగా నా తోటి విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశాను మనకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత మైన విద్య పౌష్టికాహారంతో భోజనం ప్రభుత్వ పాఠశాల మనకు అందిస్తుంది నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ కూడా ఇస్తుంది కావున విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని కోరుతూ ప్రైవేట్ పాఠశాల వద్దు మనకు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని తెలిపారు

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా...



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ
- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు
- రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -13:** అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.

కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.

కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.

గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు.

మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు.

రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.

అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన జిఎం(ఐఈడి) రవి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 13,**సింగరేణి కాలరీస్ స్టోర్స్ జనరల్ మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు చేబట్టిన బి.రవి తమ అధికారిక పర్యటనలో భాగంగా శుక్రవారం మణుగూరు ఏరియా పర్యటరణకు విచ్చేసి ముందుగా మర్యాద పూర్వకంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ని కలువడం జరిగింది.

ఈ సందర్భంగా నూతన జనరల్ మేనేజర్ (ఐఈడి) గా కార్పొరేట్ నందు బాధ్యతలు స్వీకరించి మణుగూరు ఏరియా పర్యటనకు మొదటి సారిగా విచ్చేసిన బి. రవిగారిని జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు ఇతర అధికారుల చేతుల మీదుగా అభినందనపూర్వకంగా సత్కారించాడు.

ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఏరియా ఉన్నత అధికారులతో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ బి.రవి మణుగూరు ఏరియా నందు 2010 సంవత్సరం నుండి 2020 సంవత్సరం వరకు ఏరియా ఐ ఈ డి అధికారి గా పని చేసినారు. ఉద్యోగుల బదిలీలు, నియమకాలు మరియు పదోన్నతులు చేయుటకలో ఎంతో నైపుణ్యత గలవారు, అలాగే అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేవారు. అదే విదముగా జనరల్ మేనేజర్ (ఐఈడి) గా కార్పొరేట్ నందు బాధ్యతలు స్వీకరించినందుకు అభినందలు తెలియచేసినారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ , డిజిఎం (ఐఈ) కే వెంకట్ రావు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం (ఫైనాన్స్) ఎం. అనురాధ గారు, ఏరియా పర్చేస్ అధికారి ప్రవీణ్ కుమార్, క్వాలిటీ అధికారి నాగ రమేశ్ , ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్ , ఎస్ఈ (సివిల్) బి.వి.వి.ఎన్ పాత్రుడు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ , మేనేజర్ (ఐటి) సాయి సురేశ్ , అవినాష్, డై. పిఎం , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ , డివై. ఎస్ఈ (సివిల్) డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్, పిఏ రాంబాబు ఇతర అధికారులు మరియు మినిస్ట్రియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో టి డబ్ల్యూ ఏ ఎఫ్ తృతీయ జిల్లా మహాసభలు.

రాష్ట్ర కార్యదర్శి, కర్ర అనిల్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 13,**చర్ల/ భద్రాచలం : జూలై 12,13 తేదీలలో భద్రాచలం పట్టణంలో టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ కర్ర అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో జరిగిన తృతీయ మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే తృతీయ మహాసభల సందర్భంగా 12వ తేదీన జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పై నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్ట్ యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి జర్నలిస్టులకు అండగా నిలిచి జర్నలిస్టుల హక్కుల ను సాధించిందన్నారు. భద్రాచలంలో ఘనంగా నిర్వహించనున్న తృతీయ మహాసభల విజయవంతని కి యూనియన్ సభ్యులతో పాటు, ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరినాథ వర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం...

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -13:**ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావుతో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు.

వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -13:** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన నేతలకు ఘన సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 13,**భద్రాచలం లోని జిల్లా అధ్యక్షుల వారి క్యాంపు కార్యాలయంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఇటీవల ఏఐసిసి ద్వారా నియమితులైన నల్లపు దుర్గాప్రసాద్, మోతుకురి ధర్మారావు, నాగ సీతారాములుని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య స్వయంగా పాల్గొని, వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలలో నాయకులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలి - డిప్యూటీ తాసిల్దార్ స్వప్న




**జూన్ 12 (సీ కే న్యూస్) చేగుంట:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, భూభారతి కార్యక్రమని రాష్ట్రమంతా,02 06,2025 నాడు ప్రారంభించి భూభారతి ప్రజల వద్దకే రైతన్న నుంచి మంచి స్పందన, లభిస్తుంది 13-06-2025 శుక్రవారం నాడు చేగుంట మండల్ మక్కారాజ్ పేట గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి చేగుంట మండల్ డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు భూభారతిలో సాదా బైనామాలు కొనుగోలు భూములపై వచ్చిన ఫిర్యాదులు 29 ది, ప్రతి ఒక్క ఫిర్యాదును మేరకు ప్రభుత్వం స్పందించి ప్రతి ఒక్క రైతు చేసుకున్న ఫిర్యాదుల మేరకు ప్రతి దాని పరిశీలించి ప్రజాస్వామ్యంబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్ఐ సంతోష్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నాగరాజు, శ్రావణ్, ప్రణయ్, యాట పోచయ్య, బండారి రాజు, పాల్గొన్నారు,

# చర్లపల్లి నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## అధికారులతో డివిజన్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తెలియజేశారు శుక్రవారం ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కుషాయిగూడ, వి ఎన్ రెడ్డి నగర్ సాయి కృష్ణ ఎంక్లేవ్ , శివ సాయి నగర్, న్యూ వాసవి శివ నగర్, వైష్ణవి ఎంక్లెవ్,సోనియా గాంధీ నగర్ డిసి కాలనీ, చర్లపల్లి విలేజ్, బి.యన్.రెడ్డి నగర్ లో మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించడానికి మరియు కాలనీల సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వాటర్ వర్క్స్ మరియు జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే దగ్గర వుండి పరిశీలించారు.పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.

అనంతరం ఎమ్మెల్యే కుషాయిగూడ లోని బస్తి దవాఖాన నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయానికి రావాలని ఆదేశించారు.అంగడివాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పిల్లలకు మంచి ఆహారం అందించాలని



సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల యాక్షన్ ప్రణాళికలో భాగంగా తడి పొడి చెత్త వేరు చేసే అవగాహన సదస్సు

- పలు కార్యక్రమాల గురించి అవగాహన కల్పించిన కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపల్ పరిధిలోని రచ్చ రామ్ రెడ్డి గార్డెన్స్ లో మహిళలకు తడి మరియు పొడి చెత్త పై అవగాహన కల్పించడం జరిగినది. రోజు వారి కార్యక్రమాలలో మిగిలిన తడి చెత్తను తన ఇంటిలోనే కంపోస్ట్ ఎరువు తయారు చేయు విధానాన్ని అవగాహన కల్పించనైనది.జాతీయ పోషక ఆహార సమస్త వారి ప్రతినిధి ఆధ్వర్యంలో రోజువారి పోషక ఆహార విలువలపై అవగాహన కల్పించనైనది.స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించినైనది. ?రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాంపల్లిలోని 3వ వార్డ్ డి ఎస్ ఆర్ ఇన్నూవ్ లో నాలా క్లీనింగ్ చేయనైనది.రాంపల్లి వార్డు కార్యాలయంలో సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ. %వా%.భాస్కర్ రెడ్డి,మేనేజర్ శ్రీ. %దీ%. సురేష్ రెడ్డి, జాతీయ పోషక ఆహార నుండి శ్రీ. ఋషికేష్, మెప్మా ఎడిఎంసీ శ్రీ.నరసింహ మరియు మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ప్రజలకు చుట్టం

- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జూన్13:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం పేద ప్రజలకు రైతులకు చుట్టంలాంటిదని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టంలో రైతులకు ప్రజలకు అనుగుణంగా అనేక సెక్షన్లకు కూడిన అంశాలు ఉన్నాయని , ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైతులకు , ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. రైతులందరూ ఈ సదస్సులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ తహసిల్దార్ వీరా బాయి, తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, ఆర్ఐ బాణాల రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎర్ర ఉషమ్మ భుజంగం, వార్డు అధ్యక్షులు పాశం శ్రీనివాస్, లందగిరి యాదయ్య గుండబోయిన ఐలయ్య యాదవ్,గోపన బోయిన మహేష్ యాదవ్, ఎర్ర శంకర్, బద్రి బాలరాజ్, రైతులు రాచకొండ చిరంజీవి , గోపన్న బోయిన జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

- సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ..
- ఇంటర్ విద్యాశాఖ అధికారులు
- టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి


PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER, DISTRICT PROJECT OFFICER, SS, KHAMMAM

Rc.No.3574/A5/Private Schools/2025.

Sub:-School Education – Khammam District – Fee Concession to the children of working Journalist studying in Private Recognized Schools in Khammam District – Reg.

Ref:- Representation of President, Telangana State Union of working Journalists, TUWJ (TJF) Khammam Lr.No. Nil., Dt. 12-06-2025.

* * *

The President / Gen. Secretary Telangana State Union of working Journalists, TUWJ (TJF) Khammam District Sri.A. Adinarayana and Ch. Ravi respectively and also press club President Sri Ramesh Babu have requested to inform the Private, Un Aided Schools Management of Khammam District to provide 50% fee concession to the children's studying in said schools during the academic year 2025-26. Hence the Management of Private Recognized Schools in Khammam District are informed to give fee concession to the maximum extent possible to the children of working Journalists studying in Khammam District for the academic year 2025-26.

The receipt of these proceedings should be acknowledged.

Encl:-As Stated.

District Educational Officer/Ex-Officio District Project Officer, SS Khammam.

To
All the Private recognized school management in the district through concerned Mandal Educational Officers.
Copy to the all the Mandal Educational Officers in the Khammam District.

No.02/Admissions/2025-26. Dt.11.06.2025.

CIRCULAR

Sub:- DIEO Khammam – Fee concession to the children of working Journalists studying in private recognised Jr. Colleges – Reg.

Ref:- Representation of the President, TUWJ-TJF, dt.3.6.2025.

* * *

The President/General Secretary, Telangana Union of Working Journalists, TUWJ (TJF), Khammam District Sri A Adinarayana and Ch. Ravi respectively and also Press Club President Ramesh Babu have requested to inform the private unaided Jr. College Management of Khammam District to provide 50% fee concession to the children studying in said Junior Colleges during the academic year 2025-26. Hence, the managements' of recognised private junior colleges in Khammam District are informed to give fee concession to the maximum extent possible to the children of working journalists studying in Khammam District for the academic year 2025-26.

Encls: As above.

District Intermediate Education Officer, Khammam District.

**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు.

2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు శుక్రవారం సర్క్యులర్ ను జారీ చేశారు.

తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్కులర్ కాపీలను పంపించారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు.

జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్కులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- బ్యాంకర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -13:**ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు.మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చూడాలని అన్నారు.

2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు.

అనంతరం అదనపు కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు.

2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్ కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది.

ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడి...

**పోలీసుల అదుపులో నలుగురు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పినపాక, ప్రతినిది, ( సాయి కౌశిక్),జూన్ 13,**పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నగదు, బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈ. బయ్యారం పోలిస్టేషన్ పరిధిలోని టీ కొత్తగూడెం గ్రామ శివారులోని కొందరూ వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో సంయుక్తంగా శుక్రవారం దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేశామన్నాడు. మరో నలుగురు వ్యక్తులు పారిపోయారని తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 5,100లు, 5 బైకులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 8 మంది నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లుగా ఎస్సై తెలిపారు.

## పిల్లలు నేరాల బాటపట్ట కుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే...




**ఎల్బీనగర్, అబ్దుల్లాపూర్మెట్, (సి కే న్యూస్)**పిల్లలు నేరాల బాట పట్ట కుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ పి. శ్రీవాణి అన్నారు. సురక్ష సేవా సంఘం తెలంగాణ, బార్ అసోసియేషన్ హయత్ నగర్ సంయుక్త ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో అబ్దుల్లాపూర్మెట్ మండలం జన్నారం కాలనీలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ పి. శ్రీవాణి, ఎల్బీనగర్ డివిజన్ అడిషనల్ డిసిపి కోటేశ్వర రావు, ఇన్స్పెక్టర్ వి. అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలు నేరాల బాట పట్ట కుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని తెలిపారు. పిల్లలు కచ్చితంగా పాఠశాలలు కు వెళ్ళి చదువుకోవాలని, చిన్న పిల్లలకు ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారికి కచ్చితంగా చట్ట ప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులలో పిల్లలు బడి మాని వేసి కార్మికులుగా చేరడం వలన ఎన్నో వ్యసనాలకు గురై తద్వారా నేరాలు బాట పడుతున్నారని, వీరిని సరి చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉన్నదని సూచించారు. అనంతరం అబ్దుల్లాపూర్మెట్టు ఇన్స్పెక్టర్ వి. అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరైనా చిన్న పిల్లల్ని పనిలో పెట్టుకునే వారు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపీ శంకర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా టిపిసిసి లీగల్ చైర్మన్ బొడ్డు బిక్ష పతి గౌడ్, హయత్ నగర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడెం ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి బండి. నరేష్, ఉపాధ్యక్షులు మేకల సతీష్, మాజీ కార్యదర్శి సంతోష్ గౌడ్, స్థానిక సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ మాధవ రావు, బార్ అసోసియేషన్ హయత్ నగర్ ఎగ్జిక్యూటివ్ సబ్యులు సీనియర్ న్యాయవాదులు రాజేష్, జంగయ్య, సాయికుమార్, సైదులు, సతీష్ ,జయసుధ, పద్మజ, మేఘన, శృతి, సాంబ శివ రావు, నాగ మణి, కాలనీ పెద్దలు తోర్పునూరి జంగయ్య గౌడ్, నాగవల్లి యాదగిరి, కస్తూరి రమేష్, అచ్చిని మహేష్, ఇంకా సురక్ష సేవా సంఘం క్రియాశీలక సబ్యులు, నవాజ్, సుధాకర్, రాజు, సోమేష్ తిరుమలేశ్, శిరోమణి, నవాన్, అంజి, యాకుబ్, కాలనీ మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు

**(సి కే న్యూస్)** బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

## మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి నీ మర్యాదపూర్వకంగా కలిసిన :మాజీ మార్కెట్ గౌనీ బుచ్చారెడ్డి




**పెబ్బేరు మున్సిపాలిటీ జూన్/13 (సి కే న్యూస్)**పశు సంవర్ధక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వర్యులు మరియు మక్తల్ ఎమ్మెల్యే

శ్రీ వాకిటి శ్రీహరినీ మంత్రి అయిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి స్నేహితులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గౌని బుచ్చారెడ్డి ఈ కార్యక్రమం లో జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

- ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం పేద ప్రజల కళ్ళల్లో సంతోషం...
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు జూన్13 (సి కే న్యూస్)**ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే మాట తప్పకుండా నిలబెట్టుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు పేదలకు అందిస్తున్నామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగులు అందజేశారు.గత బిఆర్ఎస్ పాలనలో మాట ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారని ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం పేద ప్రజల కళ్ళల్లో సంతోషం చూస్తున్నానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## షర్మిలకు సొంత పార్టీలో సెగ.. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడానికి రీజన్ ఇదేనా?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లాయి.

### అధికార పార్టీని ఏమనకుండా...


వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్మలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారు.

### అంతంత మాత్రంగా ఉన్న...

ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.

### షర్మిలకు వ్యతిరేకంగా...

ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.



# రెటీనా మీద వయసు దెబ్బ

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు.

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. కంట్లోకి కాంతి ప్రవేశించటం ద్వారానే సమస్త ప్రపంచం కనిపిస్తుంది. కంటి వెనకాల ఉండే రెటీనా చేసే పని ఇదే. దీని మధ్య భాగమే మాక్యులా. ఇది రెటీనాలో 2% మాత్రమే ఆక్రమిస్తుంది గానీ మెదడులో చూపునకు సంబంధించి పనుల్లో 50% పాలు పంచుకుంటుంది. రెటీనా మిగతా భాగం మొత్తం దృశ్యాన్ని చూపిస్తే.. మాక్యులా స్పష్టమైన చూపును ప్రసాదిస్తుంది. ఉదాహరణకు- పుస్తకం ముందేసుకున్నామనుకోండి. చూడటానికి మొత్తం పుస్తకమంతా కనిపిస్తుంది గానీ చదువుతున్నప్పుడు అక్షరాల మీదే దృష్టి సారిస్తాం కదా. అవి స్పష్టంగా కనిపించటానికి తోడ్పడేది మాక్యులానే. రంగురంగుల దృశ్యాలు సవివరంగా కనిపించటానికి తోడ్పడే కోన్స్ కణాలూ దీనిలోనే పెద్ద మొత్తంలో ఉంటాయి. అందుకే దీనికి రక్త ప్రసరణా ఎక్కువ అవసరమవుతుంది. వయసు మీద పడుతున్నకొద్దీ ఇది క్షీణిస్తూ రావటమే సమస్యగా పరిణమిస్తుంది. అందుకే దీన్ని ఏజ్ రిలేటెడ్ మాక్యులా డీజనరేషన్ (ఏఎండీ లేదా ఏఆర్ఎండీ) అంటారు.

### ఏంటీ సమస్య?

రెటీనాలో పది పొరలుంటాయి. అన్నింటికన్నా వెనక ఉండేది రెటినల్ పిగ్మెంట్ ఎపిథిలియం (ఆర్పీఈ). దీని ముందుభాగంలోనే రాడ్స్, కోన్స్ కణాలుంటాయి. తక్కువ కాంతికి స్పందించే రాడ్స్ రాత్రి చూపునకు తోడ్పడతాయి. ప్రకాశవంతమైన కాంతికి స్పందించే కోన్స్ కణాలు పగటి దృశ్యాలకు కీలకం. మాక్యులా క్షీణతలో కోన్స్ దెబ్బతింటాయి కాబట్టి దృశ్యక్షేత్రంలో మధ్య భాగం మసకబారుతుంది. చుట్టుపక్కల దృశ్యాలు మాత్రం బాగానే కనిపిస్తాయి. ఉదాహరణకు- ముల్లులతో కూడిన గడియారం వంక చూస్తున్నారనుకోండి. అంకెలు కనిపిస్తుంటాయి గానీ ముల్లులు కనిపించవన్నమాట. రంగులూ అంత స్పష్టంగా కనిపించవు.

### రెండు రకాలు

మాక్యులా క్షీణతలో పొడి (డ్రై), తడి (వెట్) అని రెండు రకాలున్నాయి. సాధారణంగా 90% మందిలో పొడి రకమే కనిపిస్తుంది. మిగతా 10 శాతం మందిలో తడి రకం కనిపిస్తుంది. పొడి రకం నెమ్మదిగా ముదురుతూ వస్తుంది. అందువల్ల క్రమంగా చూపు తగ్గుతూ వస్తుంది. అదే తడి రకంలో ఉన్నట్టుండి చూపు తగ్గుతుంది.

**పొడి రకం:** రక్త ప్రసరణ తగ్గటం, వాపు ప్రక్రియ (ఇన్ఫ్లమేషన్) ప్రేరేపితం కావటం వల్ల ఆర్పీఈ కణాలు దెబ్బతినొచ్చు. వృద్ధాప్య ప్రక్రియలో భాగంగానూ ఇవి క్షీణించొచ్చు. దీంతో అక్కడ పసుపుపచ్చ ముద్దలు (డ్రుసెన్స్) ఏర్పడతాయి. మాక్యులా క్షీణతకు బీజం ఇవే. డ్రుసెన్స్ క్రమంగా ఒకదాంతో మరోటి కలుస్తూ రావటం వల్ల చూపు తగ్గటం ప్రారంభమవుతుంది. మొదట్లో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మధ్యస్థ దశలో చీకట్లో సరిగా కనిపించకపోవచ్చు. తుది దశలో లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. మరోవైపు షడ్భుజి ఆకారంలో ఉండే ఆర్పీఈ కణాల అమరిక మారిపోయి, చిందరవందరగా అవుతాయి. ఇవి ఒకదాని మీదికి మరోటి చేరినప్పుడు మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. అనంతరం కణాలు చనిపోవటం వల్ల ఆ భాగం నునుపుగా అవుతుంది. దీంతో అదంతా తెల్లగా అవుతుంది. ఈ స్థితిలో చాలావరకూ చూపు దెబ్బతిని పోతుంది.

**తడి రకం:** ఆర్పీఈ కణాలు చనిపోవటం వల్ల అక్కడ మరమ్మతు ప్రక్రియ మొదలవుతుంది. దీనికి రక్తాన్ని సరఫరా చేయటానికి కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. కాకపోతే ఇవి చిట్లటం.. వీటిల్లోంచి ద్రవం, రక్తం లీక్ కావటమే సమస్యగా పరిణమిస్తుంది. లీక్ అయిన రక్తం గూడుకట్టి హఠాత్తుగా చూపు తగ్గిపోతుంది.

### లక్షణాలు, సంకేతాలు

మాక్యులా క్షీణతలో చూపు నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది. చివరికి పూర్తిగా చూపు పోతుంది. తొలిదశలో వస్తువులు వంకరగా.. చిన్నగా లేదా పెద్దగా కనిపిస్తుంటాయి (మెటామార్ఫా ప్సియా). సమస్య ముదురుతున్నకొద్దీ మధ్యభాగంలోని దృశ్యాలు మసక బారుతూ వస్తాయి (స్కోటోమా). తడిరకంలో మధ్యలోని దృశ్యాలు కనిపించటం హఠాత్తుగా ఆగుతుంది.

చీకటి గదిలోకి వెళ్లినప్పుడు కళ్లు ఆ వెలుగుకు అలవాటు పడటానికి ఎక్కువ సమయం పట్టటం.

రంగులు సరిగా కనిపించకపోవటం. అంతా నలుపు, తెలుపు మాదిరిగా కనిపించటం.

వస్తువుల అంచులు స్పష్టంగా తెలియక పోవటం.

పడుకున్నప్పుడు కంట్లో లైట్లు వెలుగుతున్నట్టు అనిపించటం.

కంటి ముందు ఏవో తిరుగుతున్నట్టు, కదులు తున్నట్టు భ్రాంతి కలగటం.

అందరికీ అన్ని లక్షణాలు ఉండాల్సిన పనిలేదు. కొందరికి కొన్నే ఉండొచ్చు. ఇలాంటివి గమనిస్తే మాక్యులా క్షీణించి ఉండొచ్చని అనుమానించాలి.

### నిర్ధారణ ఎలా?

మాక్యులా క్షీణతను గుర్తించటానికి లక్షణాలే కీలకం. దీన్ని అనుమానిస్తే ముందుగా చూపు ఎలా ఉంది? రంగులు కనిపిస్తున్నాయా? లేదా? అనేవి పరీక్షిస్తారు. ఆమ్సలర్ గ్రిడ్ పరీక్ష కూడా చేస్తారు. ఇందులో అడ్డం, నిలువు గీతలతో కూడిన గ్రిడ్ను చూడమంటారు. మామూలుగానైతే గీతలు తిన్నగా కనిపించాలి. కానీ ఏఎండీ గలవారిలో గ్రిడ్ మధ్యలో గీతలు చెదిరిపోయినట్టుగా, వంకరటింకరగా కనిపిస్తాయి. అనంతరం కళ్లలో చుక్కల మందు వేసి, రెటీనా విప్పారిన తర్వాత.. ఆఫ్తల్మోస్కోపీ, స్లిట్ల్యాంప్ పరీక్షలు చేస్తారు. వీటితో చాలావరకూ సమస్య బయటపడుతుంది.

ఓసీటీ: మాక్యులా క్షీణతను నిర్ధారించటానికి ఆక్యులర్ కొహెరెన్స్ టోమోగ్రామ్ (ఓసీటీ) పరీక్ష కీలకం. ఇదే ప్రామాణికం. ఇది 3డీలో రెటీనా చిత్రాలు తీస్తుంది. ఇందులో కణాలు చనిపోయినచోట రెటీనా పలుచగా అవటం, కొత్త రక్తనాళాలు ఏర్పడటం, రక్తం గూడు కట్టడం వంటి మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. దీంతో సమస్య ఎక్కడుందో, ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తాయి. ఇప్పుడు యాంజియోగ్రామ్తో కూడిన ఓసీటీ పరీక్ష (ఓసీటీఏ) కూడా అందుబాటులో ఉంది. ఇది రెటీనాలోని పొరలను విడివిడిగా చిత్రాలు తీసి చూపిస్తుంది. దీంతో సమస్య మరింత స్పష్టంగా బయటపడుతుంది.

ఫ్లోరోసీన్ యాంజియోగ్రఫీ: ఓసీటీతోనూ సమస్య స్పష్టంగా తేలకపోతే ఇది అవసరమవుతుంది. ఇందులో సూది సాయంతో రక్తనాళం ద్వారా వర్ణద్రవ్యాన్ని పంపించి, ఫండస్ కెమెరాతో వేగంగా రెటీనా చిత్రాలు తీస్తారు. కొత్త రక్తనాళాలు ఎక్కడ లీక్ అవుతున్నాయి? ఎంత రక్తం లీక్ అవుతోంది? వంటి వివరాలు తెలుస్తాయి. ఇది జబ్బును నిర్ధరించటానికే కాకుండా.. లేజర్ చికిత్సతో లీక్ అవుతున్న రక్తనాళాలను మూసేయటానికీ వీలు కల్పిస్తుంది.

ముప్పు కారకాలు ఇవీ

వయసు: ప్రధాన కారణం ఇదే. యాభై ఏళ్ల లోపువారిలో మాక్యులా క్షీణించే అవకాశం చాలా తక్కువ. అదే 50-60 ఏళ్ల వయసువారిలో ప్రతి 200 మందిలో ఒకరికి క్షీణించొచ్చు. 60-70 ఏళ్లవారిలో ప్రతి వంద మందిలో ఒకరికి.. 70-80 ఏళ్లవారిలో వంద మందిలో ఇద్దరికి తలెత్తే అవకాశముంది. అదే 80 ఏళ్లు దాటితే ప్రతి వంద మందిలో 12 మందికి రావొచ్చు.

**చర్మం రంగు:** అదృష్టం కొద్దీ పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనకు మాక్యులా క్షీణత ముప్పు తక్కువ. ఎందుకంటే ఇది ముదురు, నలుపు చర్మం గలవారికన్నా తెల్ల చర్మం గలవారికి ఎక్కువగా వస్తుంది.

**పొగ తాగటం:** ఈ అలవాటు గలవారికి ఆరు రెట్లు ఎక్కువగా మాక్యులా క్షీణించే అవకాశముంది.

**ఇతర కారణాలు:** అధిక రక్తపోటు నియంత్రణలో లేకపోవటం, రక్తనాళాల్లో కొవ్వు పూడికలు ఏర్పడటం, చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, ఊబకాయం, కొవ్వు పదార్థాలు.. ముఖ్యంగా మాంసాహారం ఎక్కువగా తినటం, ఎండలో ఎక్కువగా తిరగటం, జన్యువుల వంటివీ కారణం కావొచ్చు.

### చికిత్స ఏంటి?

పొడి మాక్యులా క్షీణతను పూర్తిగా నయం చేయలేం. కానీ ముదరకుండా చూడొచ్చు. ఇందుకు పోషకాల చికిత్స మేలు చేస్తుంది. విటమిన్ సి, విటమిన్ ఇ, జింక్, రాగి, ల్యూటిన్, జియోగ్జాంతిన్తో కూడిన మాత్రలను రోజుకు ఒకటి చొప్పున ఆరు నెలల పాటు వేసుకోవాల్సి ఉంటుంది.

తడి మాక్యులా క్షీణతకు యాంటీవెజ్ఎఫ్ మందులు బాగా ఉపయోగపడతాయి. వీటిని సూది ద్వారా కంటి లోపలికి ఇస్తారు. ఇవి అసాధారణ రక్తనాళాల సంఖ్యను తగ్గిస్తాయి. ద్రవం, రక్తం ఎక్కువగా లీక్ కాకుండానూ చూస్తాయి. గూడు కట్టిన రక్తాన్ని కరిగిస్తాయి. కొందరికి లేజర్ సాయంతోనూ కొత్త రక్తనాళాలు మూసుకుపోయేలా చేయొచ్చు. దీంతో చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. గూడు కట్టిన రక్తం కరగటం వల్ల అంతకు ముందున్న చూపూ తిరిగి వస్తుంది.

### నివారించుకోవచ్చా?

ముందు నుంచే ఆహార, విహారాల్లో జాగ్రత్తలు పాటిస్తే మాక్యులా క్షీణించకుండా కాపాడుకోవచ్చు. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది సమతులాహారం తినటం. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. ఆహారంలో విటమిన్ సి, ఇ, ల్యూటిన్, జియోగ్జాంతిన్, జింక్, రాగితో కూడిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

మాంసాహార కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలతో కూడిన చేపలు వంటివి తినటం మంచిది.

సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చొద్దు. ఒకవేళ అలవాటుంటే మానెయ్యాలి.

ఎక్కువగా ఎండలో తిరిగేవారు యూవీ ప్రొటెక్టెడ్ కళ్లద్దాలు ధరించాలి.

బరువు అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయం, బొజ్జ తగ్గించుకోవాలి. 80 ఏళ్లు దాటినవారు ఓసీటీ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరైనా మాక్యులా క్షీణత గలవారుంటే సంతానాన్ని కనే ముందు జన్యు కౌన్సెలింగ్ తీసుకోవాలి.



నుష్రత్ భరుచ్చా నెయిల్స్ డెనిమ్ లుక్

# ఆంధ్రా కింగ్ తో రఫ్ఫాడించే ప్లాన్..?




ఉస్తాద్ రామ్ మహేష్ కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా రిలీజ్ కు రెడీ అవుతుంది. ఈమధ్యనే వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేయగా రామ్ ఎనర్జీ సినిమాతో పక్కా సూపర్ హిట్ కొట్టేస్తాం అన్నట్టుగా ఉంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ తర్వాత పూర్తిగా చేంజ్ ఓవర్ అయ్యి చేస్తున్న సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. టైటిల్ కూడా బాగా బజ్ క్రియేట్ అయ్యేలా చేసింది. ఈ సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. ఒక్క హిట్టు కూడా పడకుండానే భాగ్య శ్రీకి అప్పుడే సూపర్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. రామ్, భాగ్య శ్రీ లవ్ స్టోరీ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలోనే హైలెట్ అయ్యే అంశాల్లో ఒకటని అంటున్నారు. భాగ్య శ్రీ కూడా ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కూడా నటిస్తున్నాడు. తెలుగులో ఉపేంద్ర నటించే సినిమాలకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. ఆయన ఎలాంటి సినిమా చేసిన ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ అవుతుంది. ఉపేంద్ర తెలుగులో సన్నా సత్యమూర్తి తర్వాత చేస్తున్న సినిమా ఈ ఆంధ్రా కింగ్ తాలూకా. ఐతే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ అదిరిపోయేలా వచ్చిందని టాక్. సినిమా తప్పకుండా రఫ్ఫాడించేలా ఉంటుందని అంటున్నారు. రామ్ ఫ్యాన్స్ కోరుకునే ఎనర్జిటిక్ హిట్ బొమ్మగా ఆంధ్రా కింగ్ తాలూకా అవుతుందని అంటున్నారు. యూత్ ఫుల్ స్టోరీ విత్ లవ్ మిక్స్ చేసి యాక్షన్ ని కూడా దట్టించి వదులుతున్నారట.సో మహేష్ పి ఈసారి రామ్ ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. రామ్ కూడా ఈ సినిమా అవుట్ పుట్ మీద సూపర్ హ్యాపీగా ఉన్నట్టు తెలుస్తుంది. రాం ఈ సినిమా కోసం పూర్తిస్థాయి మేకోవర్ అయ్యాడు. యంగ్ లుక్ లో రామ్ పదేళ్లు వెనక్కి వెళ్లాడని చెబితే అతిశయోక్తి కాదన్నట్టుగా ఉంటుందట. మరి రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా ఆంధ్రా తెలంగాణా ప్రేక్షకులను ఏమేరకు మెప్పిస్తుందో చూడాలి. రామ్ లాంటి ఎనర్జీ ఉన్న హీరోకి హిట్లు పడితేనే ఇంకా మంచి మంచి స్టోరీస్ చేసే ఛాన్స్ ఉంటుంది. ఆంధ్రా కింగ్ రామ్ కి కొత్త జోష్ ఇస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు.



లేటెస్ట్ చీర ఫోటోలలో అనసూయ చాలా అందంగా ఉంది

## నిక్ జోనాస్‌తో ప్రేమలో పడిన ప్రముఖ గాయని





అమెరికన్ పాప్ గాయకుడు నిక్ జోనాస్ ప్రస్తుతం భారతీయ నటి, మాజీ ప్రపంచ సుందరి ప్రియాంక చోప్రా భర్త. ఈ జంటకు మాల్తీ మేరీ అనే కుమార్తె కూడా ఉంది. వీరి అన్యోన్య దాంపత్యం జంటలకు స్ఫూర్తి. జోనాస్ కుటుంబ బాధ్యతలను నిర్వరిస్తూనే, నటనలో కెరీర్ ని విజయవంతంగా సాగిస్తోంది ప్రియాంక చోప్రా. ఈ ముంబై భామ ప్రస్తుతం మహేష్-రాజమౌళి పాన్ ఇండియా సినిమాలోను నటిస్తోంది. ఇదిలా ఉంటే ప్రియాంక చోప్రా భర్త నిక్ జోనాస్ తో 20ఏళ్ల నాటి డేటింగ్ రోజుల్ని గుర్తు చేసుకుంది ప్రముఖ పాప్ గాయని మిలీ సైరస్. అతడంటే ఇప్పటికీ ప్రేమ ఉందని, నిక్ నేమ్ %-%నైలీ%-%ని కూడా ప్రస్తావించింది. మిలీ సైరస్ – నిక్ జోనాస్ విడిపోయి దాదాపు రెండు దశాబ్దాలు అయింది. ఇద్దరూ కెరీర్ పరంగా ఎవరికి వారు చాలా దూరం ప్రయాణించారు. ప్రస్తుతం మిలీ సంగీతకారుడు మాక్స్ మొరాండోతో డేటింగ్‌లో ఉంది. అయినా ఇప్పటికీ నిక్ జోనాస్ ని ప్రేమిస్తున్నానని మిలీసైరస్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఎప్రీ సింగిల్ ఆల్బమ్ పాడ్‌కాస్ట్‌లో కనిపించిన మైలీ %--%నాకు నిక్ అంటే ఇష్టం.. చాలా ఇష్టపడుతున్నాను%--% అని నిజాయితీగా అంగీకరించింది. నిక్ జోనాస్ ప్రస్తుత కుటుంబం గురించి వ్యాఖ్యానిస్తూ, అతడు పిల్లలతో హాయిగా ఉన్నాడు.. అని అంది. నిక్ జోనాస్ – మైలీ సైరస్ 2006లో మొదటిసారి ఒకరినొకరు కలుసుకున్నారు. తర్వాత డేటింగ్ చేసారు. కానీ ఆ తర్వాత విడిపోయారు. ఈ బ్రేకప్ తర్వాత తాను చాలా ఏడ్చానని మిలీ సైరస్ తెలిపారు. కలిసుందామని ప్రాధేయపడినట్టు తెలిపింది. కానీ డిస్నీలో కెరీర్ కోసం ప్రయత్నంలో నిక్ జోనాస్ తనను దూరం పెట్టాడని కూడా మిలీ నిజాయితీగా చెప్పింది. ఇక అతడిపై విరహంతో ఏకంగా ఒక సింగిల్ సాంగ్ నే రాసింది మిలీ. %-%కాంట్ బి టేమ్డ్ ఆల్బమ్ నుండి నిక్ – టేక్ మీ అలాంగ్%-%లో తమ మధ్య రిలేషన్ షిప్ ని ఆవిష్కరించింది.